2 రోజుల పాటు సిటిజన్ ఔట్‌రీచ్ ప్రోగ్రాం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను తెలియజెప్పేందుకు రెండు రోజులపాటు సిటిజన్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ నిర్వహి స్తున్నట్టు కాకినాడ నగరపాలకసంస్థ ఎడిసి సీహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. సోమవారం ఆయన దుమ్ములపేట ప్రాంతంలోని 10-ఎ సచివాలయం పరిధిలో సిటిజన్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అర్హత ఉండి సాంకేతిక పరమైన ఇబ్బందుల వల్ల ప్రభుత్వలబ్ధిలో సమస్యలుంటే ఆరా తీశారు. వీటిపై సోమ, మంగళ వారాల్లో రెండు రోజులపాటు నగరంలోని 100 సచివాలయాల పరిధిలో సర్వే నిర్వహించి దాదాపు లక్షా 30వేల ఇళ్లను సందర్శించి సిటిజన్ ఔట్‌రీచ్ మొబైల్‌యాప్‌లో నమోదు చేస్తామన్నారు. ప్రత్యేకాధికారులు, నోడల్ ఆఫీసర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి సర్వే ప్రక్రియ పూర్తిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీపీఆర్వో మానే కృష్ణమోహన్ పాల్గొన్నారు.

నర్సింగ్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్..?

ఆరు బయట టెంట్‌లో కిక్కిరిసి కూర్చున్న విద్యార్థులకు జరుగుతున్న పరీక్షలు

- పాస్ కోసం సొమ్ముల వసూలు చేశారంటూ గుమస్తాపై ఆరోపణలు
- నామమాత్రపు చర్యలతో సరిపెట్టిన అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా జిఎన్‌ఎం పరీక్షలు నిర్వహణ

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ జీజీహెచ్ పరిధిలో నిర్వహిస్తున్న జీఎన్ఎం పరీక్షల్లో జోరుగా మాస్ కాపీయింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. జీజీహెచ్ లో నర్సింగ్ విభాగంలో గుమస్తాగా పని చేస్తున్న ఓ వ్యక్తి పరీక్షల్లో పాస్ చేయించేందుకు, స్లిప్పులు పెట్టి చూసి రాసుకునేందుకు వీలుగా ఆయా కళాశాలల ద్వారా ఒక్కో విద్యార్థి నుంచి రూ.వేలల్లో సొమ్ములు వసూలు చేయించినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే అధికారులు మాత్రం సరైన చర్యలు తీసుకోలేకపోయారు. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు జరుగుతున్నా ఉన్నతాధి. కారులు పట్టించుకోవడం లేదు. జిల్లా వ్యాప్తంగా 52 కళాశాలలకు చెందిన విద్యార్థులకు జీఎన్‌ఎం పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 2500మంది, సెకండ్ఇయర్ 1700 మంది, థర్డ్ ఇయర్ 1450మంది చదువుతుండగా ఈ నెల 23 నుంచి కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఆవరణలో పరీక్షలు జరుగుతున్నాయి. ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు నాలుగు పరీక్షలు చొప్పున మూడో సంవత్సరం వారు 2 పరీక్షలు రాస్తున్నారు. ఈ నెల 31, వచ్చే నెల1(మంగళ, బుధవారం) పరీక్షలు ముగియనున్నాయి.

ఫిర్యాదులు వస్తే గుమస్తాపై చర్యలు

సొమ్ములు వసూలు చేసినట్లుగా తల్లిదండ్రుల నుంచి గానీ, విద్యార్థుల నుంచి గానీ లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేస్తే సంబంధిత కళాశాలలు, గుమస్తాపై పూర్తిస్థాయిలో చర్యలకు సిఫార్సు చేస్తాం. పరీక్షలు రాసేందుకు ఎనిమిది పెద్ద గదులను ఏర్పాటు చేసినప్పటికీ సరిపడని నేపథ్యంలోనే తప్పనిసరి పరిస్థి తుల్లో టెంట్లు వేసి నిర్వహిస్తున్నాం. మరోవైపు ఎంబీబీఎస్ పరీక్షలు జరుగుతున్నాయి.

డాక్టర్ హేమలతాదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్

విద్యార్థుల నుంచి భారీగా సొమ్ములు వసూలు

నర్సింగ్ పరీక్షల్లో భాగంగా సిబ్బంది మూడు రోజుల క్రితం తనిఖీలు చేస్తుండగా విద్యార్థుల నుంచి భారీగా స్లిప్పులు బయటపడడంతో మాస్ కాపీయింగ్ బాగోతం బయట పడింది. జిజిహెచ్‌లో నర్సింగ్ గుమస్తాగా పని చేస్తున్న ఓ వ్యక్తి ప్రోద్బలంతో పరీక్షల్లో దర్జాగా కాపీయింగ్ చేసుకునే విధంగా జిల్లాలోని కొన్ని కళాశాలల యజమాన్యాలు ఒక్కో విద్యార్థి నుంచి రూ.2,500 నుంచి రూ.3 వేలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ సొమ్మునంతా గుమస్తా ద్వారా కొందరు సిబ్బందికి అందించినట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు తమకు నచ్చిన విధంగా కాపీయింగ్‌కు పాల్పడేందుకు అనువుగా స్లిప్పులను తీసుకొచ్చినట్లు జిజిహెచ్ అధికారులు గుర్తించారు. దీంతో మాస్ కాపీయింగ్ కోసం డబ్బులు వసూలు చేసిన వ్యవహారం బయట పడింది. దీనిపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సీరియస్ అవ్వడంతో ఆమె ఆదేశాల మేరకు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతా దేవి నర్సింగ్, హౌస్ సర్జన్ల సీటు గుమస్తా శేఖర్‌ను పరీక్షల విధుల నుంచి మాత్రమే తప్పించారు. అయితే విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయా కళాశాలల యాజమాన్యాలపై గానీ, మాస్ కాపీయింగ్ కు కీలక వ్యక్తిగా భావిస్తున్న గుమస్తాపై గాని పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదన్నది వాదన. విద్యార్థుల నుంచి రూ. లక్షల్లో వసూలు చేసిన సొమ్ములు ఏమయ్యాయి.? ఎవరెవరికి ఎంత ముడుపులు ఇచ్చారు.? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆరుబయట టెంట్లలో పరీక్షలు

రంగరాయ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా సుమారు 700 మంది టెంట్లులో ఎటువంటి సెక్యూరిటీ లేకుండా ఆరుబయటే పరీక్షలు రాస్తున్నారు. వీరికి జీజీహెచ్ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించలేక పోయారు. ఇప్పటికే మాస్ కాపీయింగ్ జరుగుతుందన్న ఆరోపణలు విని పిస్తున్న నేపథ్యంలో ఆరుబయట టెంట్‌లో విద్యార్థులు పక్కపక్కనే ఇరుకుగా కూర్చుని పరీక్షలు రాయిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న ఎంపి గీత, కలెక్టర్ కృతిక శుక్లా

పేదల ఉన్నతికి జగనన్న చేదోడు

ప్రజాశక్తి - కాకినాడ

పేదల ఉన్నతికి జగనన్న అమలు చేస్తున్న చేదోడు పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కాకినాడ ఎంపీ వంగా గీత లబ్ధిదారులకు సూచించారు. సోమవారం పల్నాడు జిల్లా వినుకొండలో బటన్ నొక్కి జగనన్న చేదోడు పథకం కింద షాపులు ఉన్న రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీలకు రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో జిల్లా స్థాయి జగనన్న చేదోడు కార్యక్రమానికి కాకినాడ ఎంపి వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపీ గీత, కలెక్టర్ కృతికా శుక్లా, కుడా ఛైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి తదితరులు లబ్ధిదారులకు మెగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ వివక్షకు తావు లేకుండా పేదల జీవన ప్రమాణాలు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు.

కలెక్టర్ కృతిక మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం కింద మూడో విడతలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాకినాడ జిల్లాలో 13,314 మంది దర్జీలు, నాయీబ్రాహ్మణులు, రజకులకు రూ.10 వేలు చొప్పున మొత్తం రూ. 13.31 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలి పారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో గ్రామ, వార్డు సచివాలయాల వారీగా లబ్ధిదారులను ఎంపికచేసి 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించి 12,207 మంది లబ్ధిదా రులకు మొత్తం రూ. 23.98 కోట్లు ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. 2022-23 సంవత్సరానికి సంబం ధించి రూ. 13.31 కోట్ల లబ్ధి చేకూరుతోందన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ ఏటా జూన్, డిసెంబర్‌లలో ప్రభుత్వం లబ్ధి చేకూర్చుతోందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

చలో ఢిల్లీ ప్రచార యాత్ర రథాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ట్రాన్స్‌పోర్ట్ రంగ సమస్యలపై 7న జిల్లా సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

ట్రాన్స్ పోర్ట్ రంగ సమస్యలపై ఫిబ్రవరి 7న కాకినాడలో జిల్లా సదస్సు జయ ప్రదం చేయాలని కోరుతూ ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రచార యాత్ర చేపట్టారు. సోమవారం ఇంద్రపాలెం వంతెన వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషబాబ్జీ మాట్లాడుతూ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. మోటారు వాహన సవరణ చట్టం 2020 రద్దు చేయాల న్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ ఆందోళన జరుగుతుందన్నారు. ట్రాన్స్ పోర్ట్ రంగ సమస్యలపై ఫిబ్రవరి 7న కాకినాడలో నిర్వహిస్తున్న జిల్లా సదస్సుకు జిల్లాలో వివిధ యూనియన్‌ల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆర్.లక్ష్మయ్య జిల్లా సదస్సుకు ముఖ్యవక్తగా హాజరవుతారని తెలిపారు. అనంతరం నామా రాంబాబు అరుణ పతాకాన్ని ఊపి యాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సిహెచ్. రాజ్ కుమార్, మలక వెంకట రమణ, సిహెచ్. పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకట రమణ, కౌలు రైతు సంఘం నాయకులు ఎం.రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు టి. రాజా, శ్రీలక్ష్మీ గణపతి ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ కల్చరల్ అసోసియేషన్ నాయకులు యల్లబోయిన భద్రం, దాసు, దయాకర్, సత్యనారాయణ, నాని, వెంకన్న బాబు, జై భీం ఆటో యూనియన్ నాయకులు జి. సత్యానందం, క్వారీ లారీ యూనియన్ నాయకులు దుర్గా ప్రసాద్, దుర్గారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

15 ఏళ్ల పైబడిన వాహనాలను నిషేధించడం దుర్మార్గం

యు.కొత్తపల్లి : 15 సంవత్సరాల పైబడిన వాహనాలను నిషేధించడం దుర్మార్గమని సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి అన్నారు. ఏప్రియల్ 5వ తేదీన జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం కాకినాడ నుండి బయలుదేరిన "జాతా" పిఠాపురం లారీ యూనియన్ ఆఫీస్ దగ్గర యూనియన్ నాయకులతో మాట్లాడిన అనంతరం కొండెవరం చేరింది. కొండెవరం లారీ యూనియన్ ఆఫీస్ దగ్గర రవాణా రంగ కార్మికులు, అంగన్వాడీ, ఆశవర్కర్స్ నుద్దేశించి సీఐటీయూ కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వా శేష బాబ్జి మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను సర్వీస్ నుంచి నిషేదించడంతో ఆ వాహన యజమాని, దానిపై ఆధారపడిన కార్మికులు రోడ్డున పడతారని, ఆ నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల సిఐ టియు ప్రధాన కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి. అప్పారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో సతమతమౌతున్న రవాణారంగాన్ని కుదేలు చేసేలా రోడ్ టాక్స్ పెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో.సీఐటీయూ అధ్యక్షులు కె.నాగేశ్వరావు, పిఠాపురం లారీ యూనియన్ అధ్యక్షులు చంద్ర రావు, బాబీ మొదలగువారు పాల్గొన్నారు

జాతాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శేషు బాబ్జి

3న సామర్లకోట మండల వైఎస్ ఎంపిపి-1 ఎన్నిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఖాళీగా వున్న సామర్లకోట మండలం వైఎస్ ఎంపిపి-1 స్థానం భర్తీకి ఫిబ్రవరి 3వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించనున్నట్లు సామర్లకోట ఎంపిడిఒ డి శ్రీలలిత ప్రకటిం చారు. ఈ మేరకు సోమవారం సామర్లకోట ఎంపిడిఒ కార్యాలయం వద్ద వైస్ ఎంపిపి-1 ఎన్నికకు సంబంధించిన నోటిపికేషన్‌ను నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ఈ ఎన్నిక నిర్వహ ణను జిల్లా కలెక్టర్ నియమించిన గెజిటెడ్ అధికారి పెద్దాపురం డిఎల్‌డిఒ కెవిన్వీ ప్రసాద రావు పర్యవేక్షణలో ప్రత్యేక సమావేశం నిర్వ హించి వైస్ ఎంపిపి-1 ఎన్నిక నిర్వహిస్తార న్నారు. సామర్లకోట మొదటి వైస్ ఎంపిపిగా ఎన్నికైన వికెరాయపురం-2 ఎంపిటీసీ మలిరెడ్డి సూర్యావతి ఆకస్మికంగా మరణించ డంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

నేడు నీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగర్ పాలగ సంస్థ ఎన్‌సిసి క్యాంటీన్ రోడ్డు 250ఎం.ఎం.డీ.పీఇ పైప్లైన్ రిపేర్ నిమిత్తం కార్పొరేషన్ పరిధిలో 3, 4, 6, 7, 8, డివిజన్లు, 9వ డివిజన్ వెంకట్ నగర్, శాంతినగర్, భాస్కర్ నగర్, శ్రీ విద్యాకాలనీ మంచినీటి సరఫరా నిలిపివేయనున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సత్య కుమారి తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా మంచినీటి నిలువలు చేసుకోవాలని, అత్యవస రమైతే 6301387834, 9676770461 నంబర్లను సంప్రదిస్తే మంచినీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా చేయనున్నట్టు తెలిపారు.

కార్టూ'నిజం'

జిఒ.1 రద్దు చేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ (ఏపీ సివిల్ఎ) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఉప్పాడ బస్టాండ్ బంగారమ్మ రావి చెట్టు వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ విగ్రహం వద్ద నల్ల రిబ్బనుల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని, సభలో సమావేశాలు పెట్టుకునే హక్కు ఉండాలని, ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామిక హక్కులు కాపాడాలని నినాదాలు చేశారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జిఎస్ భాస్కరాచార్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జీవో నెంబర్ ఒకటి రద్దు పోరాట కమిటీ తీర్మానం మేరకు మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా, ఈ నెల 30న గాంధీజీ విగ్రహాల వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలియజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ జీవో రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కూరాకుల సింహాచలం, జనవిజ్ఞాన వేదిక జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సూర్యనారాయణ సిఐటియు నాయకులు కరణం విశ్వనాథం, పెండ్యాల సూర్య చక్రం, మొరుకుర్తి సత్తిబాబు న్యాయవాదులు రావుల రమేష్, శివ శంకర్, సిహెచ్.మనో, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, సిద్ధు, పౌర హక్కుల సంఘాలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు.

మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్నా నాయకులు

మహాత్మా గాంధీ చిత్రపటం వద్ద ఆందోళన చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

జిజిహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి కాకినాడ

కాకినాడ జిజిహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జిజిహెచ్ సెంటర్ గేట్ శిబిరం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నాయకుడు పిఎస్ రాయుడు, సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు నివాళులర్పించారు. కాకినాడ జిజిహెచ్ లో 2021 సెప్టెంబర్ లో 65 మందిని, 2022 జూన్ లో 89 మందిని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అక్రమంగా విధులకు దూరం చేసి, హైకోర్టు ఆదేశాలను కూడా అధికారులు ఖాతరు చేయకపోవడం శోచనీయమన్నారు. విధుల్లోకి తీసుకునే వరకు ఆందోళన కొనసాగుతూనే ఉంటుందని సంబంధిత అధికారులు గమనించాల న్నారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, అంతవరకూ రాకుండా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రమణ, శ్రీనివాస్, చక్రవర్తి, వరకుమార్, బేబి రాణి, చంద్రకళ, లలిత కుమారి, పద్మిని, చిన్ని, చిట్టితల్లి, గ్రేస్ కుమారి, భైరవి, నిర్మల, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 251 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందనకార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, డిఆర్ఒ కె. శ్రీధర్ రెడ్డి, జడ్‌పి సీఈవో ఎన్‌వివి సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ఎస్‌డిసి కె.మనోరమ, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి డిఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం 251అర్జీలు వచ్చాయి. అర్జీదారుని సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జతచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎస్‌పి కార్యాలయంలో ...

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి రవీంద్రనాథ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ స్పందనకు జిల్లా నలుమూలల నుంచి అర్జీలు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ అర్జీలను సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పిలు పి. శ్రీనివాస్, బి సత్యనారాయణ, డిఎస్‌పి అంబికా ప్రసాద్, కాకినాడ ట్రాఫిక్ డి.ఎస్.పి ఎం వెంకటేశ్వరరావు, కాకినాడ ఎస్‌డిపిఓ ఇ.మురళి కష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **కార్పొరేషన్ కార్యాలయంలో** కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్ కె.రమేష్ ఎడిసి సీహెచ్ నాగనరసింహారావు, ఇతర అధికారులతో కలిసి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించా ల్సిందిగా అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

మహాత్మునికి ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు ముఖ్యకేంద్రాల్లో అధికారులు, ప్రజాప్రతనిధులు, విద్యా సంస్థలలో మహాత్మా గాంధీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాకినాడ కార్పొరేషన్ : గాంధీ మార్గం అందరికీ అనుసరణీయమని యువత గాంధీ జీవితాన్ని ఆదర్శాలను అర్థంచేసుకుని ఆచరించాలని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. గాంధీభవన్‌లోని గాంధీ విగ్రహం వద్ద కలెక్టర్ కృతికా శుక్లా నివాళులర్పించారు. కార్యక్రమాల నిర్వహణకు 300 మంది విద్యార్థులకు భోజన సదుపాయం, బహుమతులు ఏర్పాటు చేసిన సత్యాస్కాన్స్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణను కలెక్టర్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హైస్కూల్, కాలేజీ విద్యార్థు లకు నిర్వహిస్తున్న పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి వచ్చిన 300 మంది విద్యార్థులకు వక్తత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. గాంధీభవన్ కార్యదర్శి వై.ఎస్.వి.ఎస్.మూర్తి, సహాయ కార్యదర్శి వక్కలంక రామకష్ణ గాంధీభవన్ చరిత్ర, వ్యవస్థా పకుల జీవిత విషయాలను తెలియజేశారు. ఒఎన్‌జిసి హెచ్.ఆర్ జనరల్ మేనేజర్ డి.మాలిక్, మేనేజర్ శంకర్ బహుమతి ప్రదానం చేశారు. న్యాయనిర్ణేతలుగా అల్లూరి సురేంద్ర, వాస సత్యనారాయణ, ప్రొఫెసర్ దోసగిరిరావు వ్యవహరిం చారు. పైడా వెంకట నారాయణ అభయం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడా వెంకటేశ్వరరావు, డాక్టర్ పైడా రామకష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి ఎం. రవీంద్రనాథ్ బాబు, ఎఎస్‌పిలు పి. శ్రీనివాస్, బి. సత్యనారాయణ, డి.ఎస్.పి. ఎ.అంబికా ప్రసాద్, కాకినాడ ఎస్.డి.పి.ఓ పి.మురళీ కష్ణారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ పోలీస్ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కాకినాడ** ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవి ఎల్ నాయుడు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర రావు, విద్యా ర్థులు నివాళులర్పించారు. **పెద్దాపురం** .మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మేనేజర్ జ్యోతి రాణి, డిఇఇ ఆదినారాయణ రావు, కౌన్సిలర్లు పప్పల దుర్గ, కట్టా రాజబాబు,విజ్జపు రాజశేఖర్,కో- ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ,సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయంలో ఎండిఓ కరక హిమ మహేశ్వరి ఆధ్వర్యంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, ఏవో వి శ్రీనివాస్, ఎంవిఎస్ జగన్నాథరావు, ఎస్ మహేష్ బాబు, కె.అప్పారావు నివాళులర్పించారు. **కరప** మండలం గురజనాపల్లి పాఠశాల హెచ్ ఎం బి.ఆర్.వి ప్రసాదరావు, స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు, ఉపాధ్యాయులు వివి రమణమూర్తి, ఏ.అర్జున రావు, బి.యస్. శ్రీనివాస్, రామ్మోహన్, కె.సరస్వతి, యమ్. మాణి క్యాంబ తదితర ఉపాధ్యాయులు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కాకినాడ గాంధీ భవన్లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న నవీన్

యువ గళం పాదయాత్రలో నవీన్

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

యువ గళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో కాకినాడ పార్లమెంట్ ఇన్‌చార్జ్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకి చేపట్టి పాదయాత్రకు ప్రజల నుంచి మంచి మద్దతు వస్తోందన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారం చేపట్టడం తథ్యమన్నారు.

ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ సీతారామారావు

పోలవరం గట్టుపై ఇళ్ల స్థలాల పరిశీలన

ప్రజాశక్తి - గండేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల స్థలాన్ని పెద్దాపురం ఆర్‌డిఓ సీతారామరావు పరిశీలించారు. అయితే పోలవరం గట్టుపై కేటాయించిన స్థలాలు మాకొద్దు అని తిరస్కరించిన లబ్ధిదారులకు తిరిగి ఆ స్థలాన్ని తీసుకోవాలంటూ చెప్పడంతో స్థానిక నాయకులు అక్కడ మట్టిని బయటికి తరలిస్తున్నారని ఆరోపణలతో వచ్చిన 'ప్రజాశక్తి పత్రిక'లో కథనానికి స్పందించిన ఆర్‌డిఓ తహశీల్దార్ చిన్నారావు, పోలవరం ప్రాజెక్టు అధికారులు, హౌసింగ్ అధికారులతో కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించి మాట్లాడారు. ఇక్కడ స్థలాలు సంబంధించి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులు మాకు వద్దని చెప్పిన విషయంపై స్థల పరిశీలించి ఉన్నత అధికారులక, కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. ఇక్కడ ప్రదేశంలో ఉన్న మట్టి వేరేచోటకు తరలించడంపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తిస్థాయిలో దీనిపై విచారణ చేపట్టి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందజేస్తామ న్నారు. హౌసింగ్ అధికారులు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టామ తెలిపారు .

రత్నగిరిపై రాత్రి వేళా అన్నదానం చేయాలి

డయల్ యువర్ ఇఒకు ఓ యాత్రికురాలి వినతి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరి కొండపైకి విచ్చేసిన భక్తులకు రాత్రి సమయంలో కూడా ఉచితంగా అన్నదానం గాని, అల్పాహారం కానీ ఏర్పాటు చేయాలని దీని వలన పేద మధ్యతరగతి భక్తులకు ప్రయోజనం చేకూరుతుందని కిర్లంపూడి చెందిన కష్ణవేణి అనే యాత్రికురాలు సోమవారం కొండపైన దేవస్థానం ఇఒ ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి నిర్వహించిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో అభ్యర్థించారు. అనంతరం ముఖ్యంగా వ్రత మండపాలలో వ్రతం నిర్వహించుకునే వారికి రవిక ముక్క కాకుండా రవిక(జాకెట్) వ్రత మండపం పైన ఇచ్చే బియ్యం ప్రమాణం పెంచాలని కాకినాడకి చెందిన విశ్వేశ్వరరావు కోరారు. సత్రం గదులు ఇచ్చే కౌంటర్ల వద్ద ఉచిత కల్యాణ మండపం ఇచ్చే కౌంటర్ వద్ద కంప్యూటర్ పనిచేయటం లేదన్న సాకుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మరొకరు ఫిర్యాదు చేశారు. వారం రోజుల కిందట పెళ్లి చేసుకుని స్వామి వారి వ్రతం దర్శనానికి వచ్చినప్పుడు తమ బంగారం వస్తువు పడిపోయిందని ఆ వస్తువు అక్కడ పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి దొరికిందని తెలుసుకొని అడిగితే దొరకలేదని సమాధానం వచ్చిందని అక్కడ ఉన్న సీసీ కెమెరాలు చెక్ చేస్తే ఆ సీసీ కెమెరా లు పనిచేయలేదని కాకినాడ చెందిన కళ్యాణ్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు వివిధ విభాగాలు ఏఈవోలు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

పలు అభివృద్ధి పనులకు ట్రస్ట్ బోర్డ్ ఆమోదం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో ఆమోదించారు. సోమవారం రత్నగిరిపై ట్రస్ట్ బోర్డ్ సమావేశ మందిరంలో చైర్మన్ ఐవి రోహిత్ అధ్యక్ష తన దేవస్థానం ఇఒ ఎన్‌విఎస్ఎన్ మూర్తి పాలన, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు 20 అంశాలను చైర్మన్ ఆమోదం కొరకు ప్రవేశ పెట్టారు. ముఖ్యంగా సత్యగిరి కొండపైన నూతనంగా నిర్మించిన 138 గదులు, శివ సదన్ సత్రంలో 29 లక్షల వ్యయంతో ఏసీలు కొనుగోలుకు వివిధ సత్రాల్లో 10 సంవత్సరాల నుండి పాడైపోయిన ఏసీలు స్థానే కొత్తగా ఎసిలు 12 లక్షలు వ్యయంతో కొనుగోలు చేసే అంశాన్ని ఆమోదించారు. అన్నవరం దేవస్థానం దత్తత దేవాలయమైన కోరుకొండ లక్ష్మీ నరసింహ ఆలయం వార్షిక కల్యాణానికి రంగులు వేయుటకు విద్యుత్ అలంకరణకు నాలుగు లక్షలు ఖర్చు అంశాన్ని ఆమోదించారు. కొండపైన వివిధ ప్రదేశాల్లో పోలరాయిడ్ ఫొటోస్ తీసుకునే హక్కు లైసెన్స్‌ను అంశాన్ని ఆమోదించారు ప్రధాన రాజు గోపురానికి రెండు లక్షల వ్యయంతో ప్రకాశించే విద్యుద్దీపాలంకరణకు ఆమోదించారు. ఇంకా జనరల్ నెం స్వామి వారి ఆదాయ వ్యయాలు సంబంధించిన అంశాన్ని, అన్నదాన విభాగం చెందిన ఆదాయ, వ్యయాలు అంశాన్ని ఆమోదించారు. సమావేశంలో ఏసి రమేష్ బాబు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

1న కాలభైరవ స్వామి తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాట్లాడుతున్న బొడ్డు సత్యనారాయణ

తాళ్లరేవు మండలం కోరంగి పంచాయితీ సుబ్బారాయుడు దిమ్మ సెంటర్ ప్రాంతంలో ప్రతిష్ఠాత్మకమైన కాలభైరవ స్వామి తీర్థ మహోత్సవం గ్రామ ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటో తేదీన జరగనున్నట్లు నిర్వాహకులు బొడ్డు సత్యనారాయణ తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు స్వామి వారి దర్శనానికి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ చేపల వర్తక సంఘం ఆధ్వర్యంలో అదే రోజు భారీ అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెసింగి ఈశ్వరరావు, గాడిమొగ, పెద్దవలస, లక్ష్మీపతిపురం, చిన్న వలస, చిన్న బొడ్డు, పెద్ద బొడ్డు వెంకటయ్య పాలెం, సీతారాంపురం యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

కాలభైరవుడికి ఆరున్నర లక్షలతో వెండి ఆభరణాలు

కోరంగి పంచాయతీ సుబ్బారాయుడు దిమ్మ సెంటర్‌లో కాలభైరవ స్వామి విగ్రహానికి శ్రీ గణేష్ మహాలక్ష్మి చేపల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆరున్నర లక్షలతో 6 కేజీల 900 గ్రాముల వెండి ఆభరణాలు బహుకరించారు. ఈ సందర్భంగా గుడ్డువాని తూము సెంటర్ నుంచి సంఘానికి చెందిన పలువురు దంపతులు ఊరేగింపుగా వచ్చి స్వామివారికి ఆభరణాలు సమర్పిం చారు. కార్యక్రమంలో వర్తక సంఘానికి చెందిన 110 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ లో 31వేల మంది చేరిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల పరిధిలో ఆయుష్మాన్ భారత్ ఆన్లైన్ నమోదు కార్యక్రమాలు చేపడుతుండగా ఇప్పటివరకు 31,125 మంది ప్రజలు ఆయుష్మాన్ భారత్ యాప్‌లో ట్యాగింగ్ పూర్తయినట్టు సామర్లకోట ఎంపిడిఒ డి శ్రీలలిత తెలిపారు. వారిలో 22 వేల మందికి వాలంటీర్లు ఈకేవైసీని పూర్తి చేసినట్లు శ్రీలలిత చెప్పారు. సామర్లకోట మండలంలోని అన్ని గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో "సిటిజెన్ ఔట్ రీచ్" అవగాహనా కార్యక్రమాలు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఎం పీ డి వో డి శ్రీలలిత పరిశీలించి మాట్లాడారు. వైఎస్ఆర్ ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం, ఆ సంక్షేమ కాపు నేస్తం, అమ్మవడి, సున్నావడ్డీ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను పెం పెంపుదల, ఆదాయ మార్గాలకు సంబంధించి ఆయా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పరిధిలోని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పురాతన సంప్రదాయాలు కొనసాగించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమాజంలో అంతరించిపోతున్న ప్రాచీన సంప్రదాయాలను కొనసాగించవలసిన బాధ్యత మనందరిపై ఉందని టిడిపి కాకినాడ పార్లమెంటరీ అధికార ప్రతినిధి పైల సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన రజకులు నిర్వహించే బల్లల పండుగను ప్రారంభించారు. అనంతరం మేళతాళాలతో వివిధ కళారూపాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మద్ది కనకరాజు, కల్లపల్లి శ్రీను, పొట్లాడా రమేష్ అమలాపురపు శ్రీను తోకాడ రమేష్ దమరసింగ్ రాఘవ ఉన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ఏలేశ్వరం మండల పెన్షనర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఉదయగిరి సోమరాజు తండ్రి చిన్న బుజ్జి రాజు 62వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ శైలజ, గోళ్ల నాగేశ్వరరావు, కటకం కిరీటిబాబు తదితరులు ఉన్నారు.

మహా గజమాల యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అల్లవరం

అల్లవరం మండలం ఓడలరేవు నుంచి వై.జంక్షన్ మీదుగా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వరకు మంగళవారం జరిగే మహా గజమాల యాత్రను జయప్రదం చేయాలని రాజోలు తాలూకా అగ్నికులక్షత్రియ యువజన సేవా సంఘం అధ్యక్షులు, మహాగజమాల వ్యవస్థాపకులు చింతా మహానాగరాజు సోమవారం పిలుపునిచ్చారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ నిర్మాత భక్త శిఖామణి కొపనాతి కష్ణమ్మకి 12 ఏళ్లుగా మహా గజమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి, అన్ని అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు, పెద్దలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతా మహానాగరాజు, రాష్ట్ర అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి వెంకటరామరాజు, రాజోలు నియోజకవర్గ అగ్నికుల క్షత్రియ సమైక్య సంఘాల అధ్యక్షులు యిళ్లింగి వెంకటరమణ, గన్నవరం నియోజకవర్గ అగ్నికులక్షత్రియ సమైఖ్య సంఘాల అధ్యక్షులు శేరు శ్రీను, అమలాపురం తాలూకా అగ్నికులక్షత్రియ సంఘాల అధ్యక్షులు పెమ్మాడి సాయిబాబు, రాజోలు తాలూకా అగ్నికులక్షత్రియ సేవా సంఘ సభ్యులు, గజమాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గన్నారు.

రీసర్వేతో భూ వివాదాలకు చెక్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రీ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ జె.వెంకటేశ్వరి అన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకంలో భాగంగా మండలంలో మొదటిగా సోమవారం విలసవిల్లిలో డ్రోన్ ఫ్లయింగ్ పనులను ప్రారంభించారు. సర్వే అనంతరం తమ గ్రామంలో వందలాదిమందికి ప్రభుత్వ భూముల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందని సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ఎంపిడిఒ కెవెస్.గౌరీకుమారి, సర్వే డిటి, సుబ్రహ్మణ్యం, విఆర్‌ఒలు అహ్మాద్‌అలీషా, ఎన్.పళ్లంరాజు, ఎ.రాము పంచాయతీ కార్యదర్శులు దాసరి కృష్ణాజీ, కెవెస్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి కారుణ్య నియామకం

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మతి చెందిన ఉద్యోగుల కుటుంబీకులు ఇద్దరికి జూనియర్ సహాయకులుగా కలెక్టర్ కృతికా శుక్లా ఉద్యోగ నియామక పత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసురావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు జ్యోతుల నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ గండేపల్లి మండలం నీలాద్రిరావు పేటలో ఇటీవల కానుకోలను శ్రీను కుమారుడు గడ్డి మందు తాగి చనిపోవడంతో వారి కుటుంబాన్ని, తాళ్లూరుకు చెందిన పులప సూరయ్య భార్య గన్నమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, తాళ్లూరులో ఇటీవల మరణించిన కిలారి అప్పారావు కుటుంబాన్ని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పాస్టర్ సిద్ధా బత్తుల అబ్బులు కుటుంబాన్ని, సూరంపాలెం గ్రామానికి చెందిన పగడాల సత్తిబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గండేపల్లి, జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పాలచర్ల సత్య నారాయణ, దాపర్తి సీతారామయ్య, కురుకూరి చౌదరి, తాళ్లూరు సర్పంచ్ శిలామంతుల వీరబాబు, కొండ్రపు అప్పలరాజు, కుంచె రామకష్ణ, దొర, గురజాల వీరబాబు, పైణి శ్రీను, ప్రగడ రెడ్డి వీరబాబు, గోవిందు, నారాయణరావు, పగడాల చిట్టబ్బాయి, బట్ల నరేష్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట, మండపేట, ఐ.పోలవరం

సామర్లకోట, మండపేట, ఐ.పోలవరం మండలాల్లో పదో తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాభారతి స్టడీ మెటీరియల్‌ను సోమవారం పంపిణీ చేశారు. స్థానిక యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 124 పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్టడీ మెటీరియల్‌ను సోమవారం వార్డు కౌన్సిలర్ ఆవాల లక్ష్మీ నారాయణ అందజేశారు. అనంతరం పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఆహార పదార్థాలను రుచిచూసి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యు.సత్యనారాయణ, ఉపాధ్యాయులు కెవిడి తదితరులు పాల్గొన్నారు. మండపేట మండలం కేశవరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థులు నిబద్ధతతో చదివి లక్ష్యాలను సాధించాలన్నారు. తెలుగు గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొవ్వురెడ్డి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఐ.పోలవరం, కొమరగిరి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ప్రజాప్రతినిధులు స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి, ఎం.జ్యోతి, జడ్‌పిటిసి సభ్యులు మోర్త నతీష్‌కుమార్, వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణరాజు, సర్పంచ్ సమాఖ్య అధ్యక్షులు దంతులూరి వెంకట రామరాజు, ముమ్మిడివరం మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ విక్కాల శ్రీనివాస్, వైసిపి మండల కమిటి వైస్ చైర్మెన్ పెత్తనాల శ్రీనివాస్, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు, కొమరగిరి సర్పంచ్ విచాముండేశ్వరి, ఎంపిటిసి సభ్యులు సఖిలే పద్మ, కొమరగిరి, ఐ.పోలవరం హెచ్‌ఎంలు కె.శ్రీనివాసరావు, వీధి సురేష్‌బాబు, పిఎంసి చైర్మన రేవు సొరెడ్డి పాల్గొన్నారు.

లోకేష్‌పై బురద జల్లడం తగదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

లోకేష్ పాదయాత్రపై అధికార పార్టీ బురద జల్లడం తగదని పనసపాడు సర్పంచ్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేష్ అన్నారు. సోమవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు విశేషస్పందన వస్తుందన్నారు. ఒక్క కుప్పం నియోజక వర్గంలోనే లక్షలాదిమంది తెలుగు యువత తరలివచ్చి ఘన స్వాగతం పలికారని దీన్నిబట్టి చూస్తే అంతకు మించిన రెట్టింపుతో ఉభయగోదావరి జిల్లాలో పాదయాత్రను ఎంఎల్‌ఎ రాజప్ప హయాలో విజయవంతం చేస్తామన్నారు.

యుకో బ్యాంకు కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నిందితుల వివరాలు వెల్లడిచేస్తున్న ఎఎస్‌పి శ్రీనివాస్

కాకినాడ యూకో బ్యాంకులో నకిలీ బంగారం వస్తువుల తనఖా పెట్టి రూ.2.45,8400 లోన్ రూపేణా కాజేచేసిన కేసులో ప్రధాన నిందితుడు గోల్డ్ అప్రైజర్ తాడోజు శ్రీనివాసరావు, అతనితోపాటుగా మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినటుట కాకినాడ ఎఎస్‌పి పి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన పలు వివరాలను ఆయన వివరించారు. తాడోజు శ్రీనివాస రావు కాకినాడ యూకో బ్యాంకులో గోల్డ్ అప్రైజర్గా పనిచేస్తున్నాడని, బ్యాంకును మోసం చేసి, నకిలీ బంగార వస్తువులను తనఖా పెడుతూ వస్తుండేవాడన్నారు. ప్రధాన నిందితుడైన శ్రీనివాసరావుతో పాటు 31 మందిపై యూకో జోనల్ మేనేజర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కాకినాడ డిఎస్‌పి పి.మురళీకష్ణారెడ్డిని దర్యాప్తు అధికారిగా నియమించామ న్నారు. కేసు నమోదుకు ముందే అప్రైజర్ పరారీలో ఉన్నాడని, అతని ఆచూకీ కోసం నాలుగు బృందాలను ఏర్పాటు చేశామనారు. ఒక సంవత్సరం మూడు నెలలుగా యూకో బ్యాంకులో బంగారు నగలను తాకట్టు పెట్టిన గుర్తించామని, మొత్తం 30 మంది పేర్లపై ఈ విధంగా తాకట్టుపెట్టి 60 దఫాలుగా 8 కేజీల316 బంగారు నగలను తాకట్టుపెట్టి రుణాలను తీసుకున్నట్లుగా గుర్తించామన్నారు. ప్రధాన నిందితుడు శ్రీనివాసరావును, అతనికి సహకరించిన బంధువులు కొత్తల రాంబాబు, కొండేపూడి కొండరాజులను, సోమవారం అరెస్టు చేశామన్నారు. నిందితులనుంచి మరిన్ని వివరాల కోసం పోలీస్ కస్టడీకి అనుమతి ఇవ్వాల్సిందిగా కోర్టును ఆశ్రయిస్తూ పిటిషన్ ఫైల్ చేశామన్నారు. కోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత వీరిని, పోలీస్ కస్టడీకి తీసుకుని సమగ్ర దర్యాప్తు చేస్తామన్నారు. కేసు దర్యాప్తులో ప్రముఖ పాత్ర వహించిన కాకినాడ డిఎస్‌పి మురళీకృష్ణ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ నాయక్, ఇతర అధికార బృందాన్ని జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు అభినందించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

శివకష్ణ ఫైల్ ఫొటో

పెద్దాపురం మండలం రాజుపాలెం గ్యాస్ కంపెనీ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సామర్లకోట గణేష్ కాలనీకి చెందిన సామర్లకోట గణేష్ కాలనీకి చెందిన పోలిపల్లి కృష్ణ, సూర్యుడమ్మల కుమారుడు యువకుడు పోలిపల్లి శివకష్ణ (25) మృతి చెందాడు. పోలిపల్లి శివకష్ణ ఆదివారం సాయంత్రం చీకటి సమయంలో ప్రతిపాడులోని బంధువుల ఇంటికి వెళుతుండగా రాజుపాలెం గ్యాస్ కంపెనీ సమీపానికి వచ్చేసరికి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో శివకష్ణ అక్కడికక్కడే మతి చెందాడు. మతుడు విద్యుత్ లైన్ల కార్మికుడిగా పని చేస్తున్నట్టు కుటుంబీకులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం వివరాలపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో 14వ ఆర్థిక సంఘం నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులు చాలావరకు పెండింగ్లో ఉన్నందున వాటన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను మున్సిపల్ కాంట్రాక్ట్ కమిటీ ఆదేశించింది. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ చాంబర్‌లో సోమవారం సాయంత్రం కాంట్రాక్ట్ కమిటీ సమావేశాన్ని చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోసెస్, గోకిన సునేత్రా దేవిల అధ్యక్షతన నిర్వహించారు. కమిటీ సభ్యులు కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీనారాయణ, నేతల హరిబాబు తదితరులు మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులతో సంబంధించి రూ. 60 లక్షలు విలువచేసే అభివృద్ధి పనులు పలు వార్డుల్లో పెండింగ్లో ఉన్నాయని దానికి కారణాలు ఏమిటో తెలపాలని అధికారులను కాంట్రాక్టర్ సత్య నారాయణను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ సత్యనారాయణ వివరణ ఇస్తూ ఇప్పటికే తాము అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టామని, వాటికి సంబంధించి బిల్లులు తమకు రావడం లేదన్నారు. దానికి సంబంధించి మున్సిపల్ డిఈ అహ్మద్ వివరణ ఇస్తూ తమ కార్యాలయం నుంచి బిల్లులను క్లియర్ చేసి పంపించామని బదులిచ్చారు. అయితే ట్రెజరీలో తమ బిల్లులను మంజూరు చేసే విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాంట్రాక్టర్ సత్యనారాయణ తెలిపారు. కాగా మార్చి నెలాఖరులోగా పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి, వారి బిల్లులను అందించే విషయంలో ట్రెజరీ అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కరించాలని కౌన్సిలర్లు, చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు ఆదేశించారు.

ఫిల్టర్ బెడ్ చెరువులో గోదావరి జలాలను వెంటనే నింపండి : రానున్న వేసవికాలం దృష్ట్యా సామర్లకోట పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఫిల్టర్ బెడ్ (ఎన్ఎఫ్‌సిఎల్) చెరువులో పూర్తిస్థాయిలో గోదావరి జలాలను నింపి ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, వైస్ చైర్మన్ జాన్ మోసెస్ లు మున్సిపల్ డిఈ అహ్మద్, కమిషనర్ నయీమ్ అహ్మద్‌లను ఆదేశించారు. మార్చి 30వ తేదీన గోదావరి జలాల ప్రవాహాన్ని ఇరిగేషన్ అధికారులు వేసవి కాలం ప్రాధికతీతల కార్యక్రమం నేపథ్యంలో జలాల ప్రవాహాన్ని నిలుపుదల చేస్తున్నట్టు వారు తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ అధికారులతో తక్షణమే మాట్లాడి ఫిల్టర్ బెడ్ చెరువులో గోదావరి జలాలను పూర్తిస్థాయిలో నింపి, వేసవిలో పట్టణ ప్రజలు ఏమాత్రం తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో కౌన్సిలర్లు నమ్మి భద్ర రావు, నమ్మి శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ కాంటాక్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- మిల్లర్లకు సివిల్ సప్లయిస్ డిఎం పుష్పమణి హెచ్చరిక

ప్రజాశక్తి - కోటనందూరు

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన రైస్ మిల్లర్లపై చర్యలు తప్పవని సివిల్ సప్లై డిప్యూటీ మేనేజర్ పుష్పమణి హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ధాన్యం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తడిసిన ధాన్యం మొక్క అయి పోవడం వల్ల రైతులు వద్ద నుండి ముందుగా డబ్బులు వసూలు చేస్తున్నారని, రైస్ మిల్లర్ల వద్ద ఒకటి రెండు రోజులు సమయం పడుతోందని, అంతేకాక 5 కేజీలు ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాకు స్థానిక రైతులు ఫిర్యాదు చేశారు. దీనితో జిల్లా సివిల్ సప్లయిస్ డిప్యూటీ మేనేజర్ పుష్పమణి రైతులతోనూ, రైస్ మిల్లర్లతోనూ, రైతు భరోసా కేంద్రం సిబ్బందితో, స్థానిక ప్రజాప్రతినిధులతోనూ స్థానిక ఎపిడిఒ కార్యాలయంలో సోమవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రైస్ మిల్లర్లు రైతులను ఏ రకంగా దోపిడీ చేస్తున్నారనే పలు ఆసక్తికర అంశాలను రైతులు అధికారులు ముందు తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మినీ మిల్లింగ్ మిషన్ ఫీడింగ్ 22 నుండి 23 పాయింట్లు ఉండవలసి ఉండగా, రైస్ మిల్లర్లు ఈ 25 పాయింట్లు ఇంకా అధికంగా ఫీడింగ్ చేసి ధాన్యాన్ని తీసుకోవడం వల్ల ధాన్యం ముక్కలు కావడం జరుగుతోందన్నారు. రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది మినీ మిల్లింగ్ మిషన్ ద్వారా చేస్తున్న ఫీడింగ్ వల్ల రైసు తక్కువ ముక్క అవుతుందని, రైస్ మిల్లర్లు మినీ మిల్లింగ్ మిషన్‌లో చేస్తున్న ఫీడింగ్ రైస్ ఎక్కువ ముక్కల వుతుందని రైతులు అధికారులకు తెలియజేశారు. రైస్ ఎక్కువగా ముక్కవుతున్న రైతుల వద్ద నుండి మిల్లర్లు ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు చెల్లిస్తేనే ధాన్యాన్ని చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో డిప్యూటీ మేనేజర్ పుష్పమణి మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను అతిక్రమించిన మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని, రైతు భరోసా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది మినీ మిల్లింగ్ మిషన్ ద్వారా ఇచ్చిన ఫీడింగ్‌నే రైస్ మిల్లర్లు అనుసరించాలని సూచించారు. కోటనందూరు మండలానికి అదనంగా మరొక టెక్నీషియన్ ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. మండలంలో 12,400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయవలసి ఉండగా ఇప్పటి 8,300 మెట్రిక్ టన్నులను కొనుగోలు జరిగిందని, 4,100 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు విధానాన్ని రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అనుసరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర వ్యవసాయ అడ్వైజర్ కమిటీ సభ్యులు లంక ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అడ్వైజర్ కమిటీ సభ్యులు సుర్ల రాజు గొర్ల రామచంద్రరావు, మండల కో ఆప్షన్ సభ్యులు జగతల కోట సత్తిబాబు, కొరుప్రోలు కృష్ణ, తుని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెలగా వెంకటకష్ణ, ఏవో చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు,

వంట గ్యాస్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు గ్యాస్ వినియోగంపై జయరోహన్ ఇండేన్ గ్యాస్ ప్రొప్రైటర్ డాక్టర్ సూరెడ్డి శివకుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల్లో విద్యార్థులకు అవగాహన ఉండేందుకు వారి కుటుంబికులకు, పరిసర ప్రాంత ప్రజలకు తగిన సమాచారం అందేందుకు గ్యాస్ వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినట్టు చెప్పారు. గ్యాస్ లీకేజీ అయితే ఎటువంటి సమస్యలు తలెత్తుతాయనే అంశాలపై మాట్లాడుతూ ప్రధానంగా గ్యాస్ వినియోగదారులు సిలిండర్‌ను నిలువుగా నిలబెట్టడం, గ్యాస్ సిలిండర్ స్టవ్ కంటే ఎత్తులో ఉంచడం, గ్యాస్ లీకేజీ అయిన వెంటనే విద్యుత్ లైట్లు ఆర్పడం లేదా వెలిగించడం చేయకూడదని చెప్పారు. మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1906 సంప్రదించవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ కె.హరేరామకృష్ణ, అధ్యాపకులు ఎస్‌కె.మదీనా, వివి.సుబ్బారావు, డి.రాజు, ఇఎస్ఆర్ఎస్.శర్మ, ఎస్‌సిహెచ్‌వి.శివాజీ, కె.రఘు పాల్గొన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్తు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని పలువురు అన్నారు. సోమవారం నందం గనిరాజు జంక్షన్ వద్ద ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువత- హరిత' (గో గ్రీన్ చాలెంజ్) కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి ఇషా చావ్లా, రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ 'హరిత - యువత' కార్యక్రమం పేరుతో ఎంపీ మార్గాని భరత్ రామ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. రాజమండ్రి ముఖ చిత్రాన్ని మార్చేందుకు జిల్లా కలెక్టర్, కమిషనర్, ఎంపీ భరత్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, వీరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా అనేక విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం చాలా స్ఫూర్తి వంతమైనదని సినీ నటి ఇషా చావ్లా అన్నారు. ఈ సభలో నగర కమిషనర్ దినేష్ కుమార్, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, పాలిక శ్రీను, ఎన్‌వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చివటంలో ఘనంగా బల్లల పండుగ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామంలో రజకుల కుల దేవత ఈదమ్మ జాతర సోమవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 15 ఏళ్ల నుంచి ఏటా గ్రామస్తుల సహకారంతో జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్టు చివటం శ్రీ లక్ష్మీ గణపతి రజక సంఘం అధ్యక్షుడు రాజమండ్రి సత్యనారాయణ తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ జాతరలో మేళతాళాలు, బాజా భజంత్రీలు, కోయ డాన్సులు, తీన్మార్లతో గ్రామం మొత్తం ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి శ్రీనివాసరావు, రాజమండ్రి గోపాలకృష్ణ, ఇల్లింద్రపర్తి సత్యనారాయణ, రాజమండ్రి సూర్యారావు, ఇంల్లింద్రపర్తి వెంకట్రావు, రాజమండ్రి వినాయకుడు, శంకరం, పెద రామారావు, సలహాదారు రాజమండ్రి శివన్నారాయణ, రాజమండ్రి వీరాస్వామి పాల్గొన్నారు.

సిటిజన్ ఔట్‌రీచ్ కార్యక్రమం పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో విస్తతంగా జరుగుతున్న సిటిజన్ ఔట్‌రీజ్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే చేయడంలో పారదర్శకంగా వ్యవహరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకయమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన జడ్జి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి సోమవారం గౌతమి జీవ కారుణ్య సంఘం, జిల్లా ప్రభుత్వాసుపత్రిని సోమవారం సందర్శించారు. గౌతమి జీవ కారుణ్య సంఘంలో వద్ధులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. వంటశాల, భోజనశాల మరియు వసతి గదులను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన న్యాయమూర్తి సైకియాట్రిక్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో ఉన్న వైద్య సదుపాయాలు, రోగుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, ఎటువంటి సమస్య ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

రావిపాటి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

పితృవియోగంతో బాధ పడుతున్న మండలంలోని కడియపులంక గ్రామానికి చెందిన శ్రీ విజయదుర్గా నర్సరీ అధినేత రావిపాటి రామకృష్ణ సోదరులను వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సోమవారం పరామర్శించారు. ఆదినారాయణ చిత్రపటం వద్ద పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. రావిపాటి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి శ్రీనివాస్, ఆరేటి వెంకట్రావు, బోడపాటి సత్తిబాబు, వారా రాము తదితరులు ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ 12వ వార్డ్ కౌన్సిలర్ భీమవరపు విజయ్ కుటుంబానికి సిఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.5లక్షల చెక్కును ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీస్‌కుమార్ సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, పెన్మత్స చిట్టిరాజు, వి.రాజబాబు, వైస్ చైర్మన్ బోసు రాజు, సిహెచ్.శ్రీనివాసరావు, వైసిపి టౌన్ కన్వీనర్ బొంతు సత్యశ్రీనివాస్, కౌన్సిలర్ రామకృష్ణరాజు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FAMILY COURT JUDGE AT VIJAYAWADA
FCOP NO:- 1090/2019

Between:-
Dontamsetty Jaya Lakshmi
...**Petitioner**
And
Dontamsetty Tata Rao, S/o, Gangadhara Rao, Dr.No: 11, Pervari Colony, Bandaru Lanka, Amalapuram, East Godavari District: 533221.

పై నెంబరు గల పిటీషన్ ను పిటీషనరు విడాకుల నిమిత్తము శ్రీకోర్టు వారి ఎదుట దాఖలు పరచినారు. సదరు రెస్పాడెంటు అయిన దొంతంశెట్టి తాతారావు తండ్రి, గంగాధరరావు, డోరు నెం: 11, పెర్వరి కాలనీ, బండారులంక, అమలాపురం, తూర్పుగోదవరి జిల్లా వారు శ్రీకోర్టువారి నోటీసులను తీసుకొనక జాప్యం చేయుచున్నారు. పదరు రెస్పాండెంటు హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు ది.16-02-2023వ తేదీన ఉదయం 10.30ని॥లకు రెస్పాండెంటు స్వయముగా గాని, ప్లీడరుగారి ద్వారా కాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల శ్రీకోర్టు వారు పరోక్షముగా తీర్మానించెదరు.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులతో ప్రకటించటమైనది.

వాయిదా: 16-02-2023

దొంతంశెట్టి జయలక్ష్మి
పిటీషనరు

In The Court o The VIIth Addl. Motor Accidents Claims Tribunal District Judge : Gudur

M.V.O.P.No. 14 / 2019

Yanamala Polamma - Claimant
Vs
1. Danduboina Ganga Raju
and 2 others - Respondents

Notice

To,
R1. Danduboina Ganga Raju (Driver), S/o **Satyanarayana,** Residing at D.No. 6-272, Mallayapeta, Rajahmundry Town, East Godavari Dist.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే10-2-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఓ. అబ్బయ్య రెడ్డి,
వి. నరసింహారావు,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
O.S.No. 84/2022

Between:
Jaddu Leela Mruthyumjaya, S/o. Sriramulu, Hindu, aged 58 years, D.No. 36-27-2, Balla Vari Veedhi, Innispeta, Rajamahendravara, E.G.Dist.
...Plaintiff
AND
Rao Venkata Pathi Rajundra and Others ***...Defendants***
D-1: Rao Venkatapathi Rajendra, S/o. Venkata Rama Rao, Hindu, Aged about 58 years, Diwancheruvu Village, Rajanagaram Mandal and working at Srikrishnapatnam Village, Srikrishnapatnam M.P.P.School, Rajanagaram (M) ***...Defendant***

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.02-03-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, 30-1-23. **ఆర్.ఎం.కృష్ణ** అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
ఓ.ఎస్.నెం. 426/2022

బిట్వీన్:
పల్లా వెంకటేశ్వరరావు ***...వాది***
మరియు
బత్తుల అరుణ్‌కుమార్ ***...ప్రతివాది***
టు: బత్తుల అరుణ్‌కుమార్, తండ్రి: వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, నివాసం: డో.నెం. 1-6/1, రఘుదేవపురం గ్రామం, సీతానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.06-02-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాడ్రేవు సత్యమూర్తి
రాజమండ్రి, 30-1-23. అడ్వకేట్, రాజమండ్రి. సెల్: 98665 39256

మహారాజశ్రీ పిఠాపురం 12వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.ఎస్.నెం. 11/2022
ఇన్ ఓ.ఎస్.నెం. 106/2017

బిట్వీన్:
మొగలి త్రిమూర్తులు
...అప్పిలెంట్ /ప్రతివాది
మరియు
పుప్పాల వెంకట రామారావు
...రెస్పాండెంటు /వాది
టు: పుప్పాల వెంకట రామారావు, తండ్రి: నారాయణరావు, 45 సం॥లు, వ్యాపారం, C/o. డో.నెం. 4-3-102/బి, హెబ్రోను చర్చి దగ్గర, మాధాపురం రోడ్డు, పిఠాపురం, కాకినాడ జిల్లా.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంటు అయిన పుప్పాల వెంకట రామారావు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా అప్పీలు ఎ.ఎస్.నెం. 11/2022 పై ఎన్నిసార్లు నోటీసులు పంపించినా సదరు నోటీసులు మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ది.10-02-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమయినా ఉన్నచో తెలియజేసుకొనవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.** మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

//By Order of The Hon'ble XII Addl. Dist. Judge Court//

G.SURYA PRAKASHARAO
Advocate, Pithapuram